విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 24, మే - 2024 4 పేజీలు

నరసింహకొండలో ఘనంగా రథోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నరసింహకొండలోని శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా గురువారం కీ.శే.డాక్టర్ చల్లా రామచంద్రా రెడ్డి- శేషమ్మ గార్ల కుమార్తెలు చల్లా భారతి రెడ్డి, శ్రీకళ రెడ్డి, మాధవీలతా రెడ్డిలు ఉభయ కర్తలుగా వ్యవహారించారు. రథోత్సవం సందర్భంగా వైభవంగా స్వామివారిని తామర పూవులతో అద్భుతమైన అలంకారంతో వీనులకు విందుగా అలంకరించడం జరిగింది. ముందుగా ప్రత్యేమైన పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

జిల్లాలో పలుచోట్ల కార్డన్ సర్చ్ ఆపరేషన్

సరైన పత్రాలు లేని34 బైకులు, 3 ఆటోలు స్వాధీనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ,అసాంఘీకశక్తులఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యం.జిల్లా యస్పిఆదేశాల మేరకు సంతపేట, జలదంకి, ఉదయగిరి, దుత్తలూరు, కందుకూరు రూరల్,తోటపల్లి గూడూరు, కలిగిరి,వరికుంటపాడు,కొడవలూరు, వింజమూరు పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించిన నెల్లూరు పోలీసులు. పాల్గొన్న సంబంధిత డీఎస్పీ, సీఐ,ఎస్ఐ, స్పెషల్,పార్టీలతోకలిపిఆపరేషన్.సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం. ప్రత్యేక కార్యాచరణద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలుచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు,ఉపేక్షించేదిలేదు.ఆయా పరిధిలోని గ్రామాలలోని ప్రతి ఇంటిని నెల్లూరు పోలీసులు క్షుణ్ణంగా శోధించారు.

అందరి దృష్టి ఓట్ల లెక్కింపు పైనే..

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అందరి దృష్టి కౌంటింగ్ పైనే అసలు ఈ ఓట్లను ఎలా లెక్కిస్తారు రౌండ్‌లను ఎలా నిర్ణయిస్తారు?.ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది ఎన్నికల సంఘం. చీమచిటుక్కుమన్నా సరే ఇట్టే పసిగట్టేలా మూడెంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు సహా కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో హై సెక్యూరిటీ కొనసాగుతోంది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల లోపల, బయట సీసీ కెమెరాలు అమర్చి ప్రత్యేక నిఘా ఉంచారు. స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేందుకు ఓకే ఎంట్రీ, ఎగ్జిట్ ఉండేలా ఏర్పాట్లు చేయడంతోపాటు స్ట్రాంగ్ రూంకు డబుల్ లాక్ సిస్టమ్ పెట్టారు. అంతేకాదు, కౌంటింగ్‌కు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. కానీ దీనికోసం ముందు నుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపునకు 4 గంటలకు ముందు అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4 గంటలకు వెళ్లాలి. 5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్ చూపిస్తారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం కూడా చేయిస్తారు. లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మ్మొదలవుతుంది. గం.8.30ల వరకూ ఇది కంటిన్యూ అవుతుంది. పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు.ఒక నిమిషానికి 3పోస్టల్బ్యాలెట్‌లులెక్కిస్తారనిఅంచనాగా ఉంది. రౌండ్లను ఎలా నిర్ణయిస్తారు..? నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను, వాటిపరిధిలోపోలైన ఓట్లు ప్రాతిపాదికన ఎన్నిరౌండ్‌లు కావాలోనిర్ణయం తీసుకుంటారు.ఒక్కో రౌండ్‌కు30నిమిషాల సమయం వరకూ పడుతుంది. 14, 15 టేబుళ్లపై లెక్కింపు చేస్తారు. ఒకసారి మొత్తం టేబుళ్లపై ఉన్న ఈవీఎంల లెక్కింపు పూర్తయితే ఒక రౌండ్ పూర్తయినట్టుగా నిర్ధారిస్తారు.

వివి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు ఎలా?

ఓటింగ్ పట్ల విశ్వాసాన్ని మెరుగుపరచడానికి 2013లో ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్ సిస్టమ్‌ని వివిపీపీఏటీలకు జోడించారు. వివిపీపీఏటీ సిస్టమ్ అభ్యర్థి పేరు, ఎన్నికల చిహ్నాన్ని కలిగి ఉన్న ప్రింటెడ్ పేపర్ స్లిప్‌ను రూపొందిస్తుంది. ఈవీఎంల లెక్కింపు పూర్తయిన అనంతరం వీవీప్యాట్‌ల స్లిప్పుల లెక్కిస్తారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల నెంబర్స్‌ను చీటీలపై రాసి లాటరీ తీస్తారు. ఏయే వీవీ ప్యాట్ స్లిప్పులు లెక్కించాలో లాటరీ ద్వారా నిర్ణయం తీసుకుంటారు.ఈవీఎంల లెక్కింపులో వచ్చిన ఓట్లు వివిపీపీఏటీల స్లిప్‌ల ఓట్లను చూస్తారు. ఏదైనా వ్యత్యాసం

2

కౌంటింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కమిటీ సభ్యుల బృందం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎన్నికల సంఘం సూచనల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ అదేశముల మేరకు సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో చివరి ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కమిటీ అధ్యక్షుడు /117 – నెల్లూరు సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ జిల్లా కౌంటింగ్ కమిటీ సభ్యులకు సూచించారు. స్థానిక కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్తో కలిసి రిటర్నింగ్ అధికారి/కమిటీ అధ్యక్షుడు నేతృత్వంలోని కమిటీ సభ్యులంతా గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలనూ తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో చైర్లు, టేబుళ్ల ఏర్పాటు, ఇంటర్నెట్, కేబుల్స్, లాప్ టాప్స్, ప్రింటర్లు, స్కానర్లు, సిసి కెమెరాలు వంటి సాంకేతిక పరికరాలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రాంగణంలో తాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, బారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్.ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్.డి.ఓ,మలోలా, అడిషనల్ ఎస్పీ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, నెల్లూరు రూరల్ తహశీల్దార్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత పెంచలస్వామి కళ్యాణం కమనీయం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలం లోని పెంచలకోన క్షేత్రం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో గురువారం పౌర్ణమి శ్రీవారి తిరు కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 5గంటలకు శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వా మికి పూలంగి సేవ,శ్రీ అమ్మ వార్లకుపూలంగి సేవ,శ్రీ ఆంజనేయస్వామి వారికి పూలంగి సేవ ప్రదాన అర్చకు లు,సీతారామయ్యస్వామి, పెంచల పెంచల స్వామి,వేధపండితుల, అ ర్చకుల వేధమంత్రాలతో మంగళవా యిద్యాల మధ్య పూలంగి సేవ నిర్వహించారు. శ్రీ వారి కళ్యాణ మండపానికి ప్రత్యేక పుష్పాలంకరణ చెసి వేడుకగా పెంచలస్వామి వివాహం భక్తు సందోహం మధ్య ప్రదాన అర్చ కులు, వేధపండితులు, మంత్రోచ్చరణలతో, మంగళ వాయిద్యాలతో, అశేష భక్త జనం నడుమ చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత పెంచ స్వామి కల్యా ణం అంగరంగ వైభ వంగా జరిగింది. తమ ఇష్ట దైవం కళ్యాణాన్ని తనివి తీరా తిలకించిన భక్తులు ఆనందం డోలికల్లో మునిగిపోయారు.ఈ ఘ డియల్లోనె పలు జంటలు విహబంధంతో ఒక్కటయ్యాయి, నవ వధువ రులు, బంధువులు, స్నేహితుల సంది డితో కోన క్షేత్రంలో ఒక్కసారిగా పెళ్ళి కళ సంతరించింది.సాయంత్రం 6 గంటలకు శ్రీవార్లుసాయంసంధ్యవేళ భక్తుల నడుమ సాగిన శ్రీవారి రథో త్సవం(తిరు త్తేరు)కోన మాడ వీధు ల్లో స్వామివార్లను నేత్రానందంగా దర్శించుకోన్నారు.రాత్రిగజవాహనోత్సవం,గజవాహనంపై స్వామివార్లను కోలువు తీర్చి వివిధ రకాల పుష్పాలతో ఆలంకరిం పజెసి ఆభరాణలతో శోభాయనంగా అలంకరించి మాడవీధుల్లో స్వామివార్లు విహరించారు,రాత్రి 12.05 గంటలకుస్వామి వార్ల ఏకాంతం సేవ ఈ వేడుకను ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.బ్రహ్మోత్స వాలు ఆలయ డిప్యూటీ కమీషనర్, కార్య నిర్వహణాధికారి కెవి సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో,సూళురు పేట చెంగాళమ్మ దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ డబ్బుగుంట వేంకటేశ్వర్లు పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగ కుండా,అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ సిబ్బందికి పలు సూచనలు చెసి అప్రమత్తంగా ఉండాలని భక్తులకు అందుబాటులో వుండాలన్నారు.

భూసార పరిరక్షణకై రైతులకు అవగాహన అవసరం

విశాలాంధ్ర-కందుకూరురూరల్ : కందుకూరు మండలంలోని విక్కిరాలపేట కొండి కందుకూరు గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో భూసార పరిరక్షణకై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయాధికారి వి .రాము ఆధ్వర్యంలో జరిగినది , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి.అనసూయ మాట్లాడుతూ(విక్కిరాలపేటలో) రైతులందరూ భూసార పరిరక్షణకు, నాణ్యమైన దిగుబడులు పొందటానికి రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, సమగ్ర పోషక యాజమాన్యం కొరకు సేంద్రీయ, జీవన ఎరువులు మరియు పచ్చిరొట్ట ఎరువులు విత్తనాలు వాడాలని, ఇవి వాడటం వలన భూమి సారవంతం అయ్యి, భౌతిక రసాయన స్వరూపం మారి, గుళ్ళ బారి, నీటిని పీల్చుకునే గుణం పెరిగి , భూమిలో కర్బన శాతం పెరిగి,సమతుల్యమైన పోష కాలు మొక్కకు అంది మంచి దిగుబడులు పొందటానికి అవకాశం ఉందని తెలియజేసారు మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లాడుతూ కొత్తరకం ఎరువులైన నానో యూరియా మరియు నానో డి ఎ పి ఎరువులు పై పాటుగా పిచికారీ కొరకు అందుబాటులో వున్నాయన్నారు.భూమి కాలుష్యాన్ని, రైతు ఖర్చు తగ్గించి మంచి దిగు బడులు పొంద వచ్చునని తెలిపారు. అలాగే 50 శాతం రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతు లకు అంద జేసేందుకు సిద్ధంగా ఉన్నాయి అని, కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పై కార్యక్రమంలో విక్కిరాలపేట, కొండి కందుకూరు,గ్రామ వ్యవసాయ సహాయకులు డి.రోషిణీ, కె.చంద్రిక మరియు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అందరి దృష్టి ఓట్ల లెక్కింపు పైనే..

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే మళ్లీ స్లిప్పులను రెండోసారి లెక్కపెడతారు. ఇలా మూడు సార్లు చేస్తారు. అప్పటికీ తేడా వస్తే స్లిప్పులలోని లెక్కనే పరిగణనలోకి వెళ్తుంది. అయితే ఇక్కడ గమనిం చాల్సింది ఏంటంటే.. ఈవీఎంల లెక్కింపుతో అనధికారికంగా ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో అర్థమవుతుంది. కానీ వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు పూర్తయ్యేదాకాఅధికారికంగాప్రకటించడం అనేది ఉండదు.ఎన్నికల్లో ఒక రౌండ్ ఫలితాలు ఈసీ అధికారికంగా ప్రకటించాలంటే 30 నుంచి 45 నిమిషాల సమయం పడుతుంది. రౌండ్ పూర్తి అయిన తర్వాత అన్ని పార్టీ లు, స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలి. మైక్రో అబ్జర్వర్, కేంద్ర ఎన్నికల పరిశీలకుల సంతకాలు చేయాలి. ఆ తర్వాత ఏవైనా ఈవీఎంలలోని ఓట్లను ఎన్నికల పరిశీలకుడు ఫలితాల రికార్డులతో పరిశీలిస్తారు. ఈవీఎంలలో వచ్చిన ఓట్లు, వీవీ ప్యాట్లలో వచ్చిన ఓట్లు సరిపోవాలి. ఆ తర్వాత ఏజెంట్లు ఎవరికి అభ్యంతరం లేదని చెప్పిన తర్వాత ఆర్వో రౌండ్ ఫలితాలు అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియలో ఏదైనా అభ్యంతరం ఉంటే ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యం అవుతుంది.

ఓట్ల లెక్కింపు ఇలా..

ఒక్కో ఈవీఎంలో వెయ్యి నుంచి 1200 ఓటు ఉంటాయి. రౌండ్ కి 14టేబుల్స్ మీద.. అంటే 14,000 నుంచి 15,000 ఓట్లు తెలుస్తాయి.లక్ష ఓటర్లు ఉంటే 8 నుంచి 10 రౌండ్లలో ఫలితం వస్తుంది. రెండు లక్షలు ఉంటే 16లేదా 20 రౌండ్లలో ఫలితం వెలువడుతుంది.

ఓట్ల లెక్కింపు బాధ్యత ఎవరిది?

ఒక నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారి బాధ్యత వహిస్తారు. ఇందులో ఓట్ల లెక్కింపు కూడా ఉంటుంది. రిటర్నింగ్ అధికారి ప్రభుత్వ అధికారి లేదా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రతి నియోజకవర్గానికి భారత ఎన్నికల సంఘం చేత నామినేట్ చేయబడిన స్థానిక అధికారి అయి ఉంటారు.

కౌంటింగ్ ఎక్కడ జరుగుతుంది?

పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఓట్లను లెక్కించే స్థలాన్ని రిటర్నింగ్ అధికారి నిర్ణయిస్తారు. కౌంటింగ్ తేదీ, సమయం కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిర్ణయించడం జరుగుతుంది. ఆదర్శవంతంగా ఒక నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపును ఒకే చోట చేయాలి. ప్రాధాన్యంగా ఆ నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయంలో చేయాలి. ఇది రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో సరాసరి 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటాయి. ఈ పరిస్థితిలో రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్‌లకు ఒకే చోట కానీ, వేర్వేరు స్థానాల్లో కానీ లెక్కింపు జరుగుతుంది.

నేడు ఉస్మాన్ సాహెబ్ పేటలో రథోత్సవం.. విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరం రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేట శివాలయం రథోత్సవం కారణంగా రేబాల హాస్పిటల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేట, రేబాల వీధి, ప్రకాష్ నగర్,ఎన్ డి ఆర్ లేఔట్, స్టోన్ హౌస్ పేట మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో ఉదయం 8.00గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందివినియోగదారులు ముందస్తుచర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేస్తున్నాము. అనిఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్, నెల్లూరు టౌన్ డివిజన్ఏసోమశేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా గురువారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నేడుప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : 33/11 ఏ.కె.నగర్ సబ్ స్టేషన్ లోని 11 కె.వి. చంద్రమౌళి నగర్ ఫీడర్ నందు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సావిత్రి నగర్, గాయత్రి నగర్, వేదయపాలెం తదితర ప్రాంతాలలో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది వినియోగదారులు ముందస్తుచర్యల తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేస్తున్నాము. అని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

సమాజంలో అసమానతలు వివక్షతలు అంతరించాలంటే బౌద్ధమే శరణ్యం..

జాషువా సాహిత్య సాంస్కృత సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు గ్రంథాల యంలో ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ఈ రోజు బుద్ధ పౌర్ణమి సందర్భంగా ధమ్మచక్ర ఫౌండేషన్ నిర్వాహణలో గౌతమబుద్ధ జయంతి సభను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ప్రధాన సందేశకులుగా హాజరైన "జాషువా సాహిత్య సాస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ "నేటి సామా జిక సంక్షోభ సమాజంలో బుద్ధుని బోధనలు అనుసరణీయమని అన్నారు.శాంతి సమానత్వం సౌభాతృత్వంతో మానవాళి జీవిం చాలని బౌద్ధం బోధించిందని , ప్రపంచంలో వివక్షతలు యుద్ధాలు అంతరించడానికి బుద్ధుని మార్గాన్ని ఆచరించాలని,బౌద్ధం ఆవ శ్యకత గురించి తెలియజేసారు.ఈ బుద్ధ జయంతి కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్ బోధి "త్రిశరణ - పంచశీల" పఠనంతో బుద్ధునికి నివాళులు అర్పించినారు. 'త్రిశరణ, పంచశీల ఆవశ్యకత గురించి వివరిస్తూ మనసు ప్రధాన కేంద్రముగా, ప్రపంచంలో ప్రతి మనిషిలో దుఃఖం ఉంది, దుఃఖ నిర్మూలనకు మార్గం పంచశీల, అష్టాంగ మార్గంలో ఉంది, అది బౌద్ధంలోనే ఉంది అని అన్నారు. గ్రంథాలయ పాలకురాలు పి. నాగరజని మాట్లాడుతూ " విద్యార్థి -యువజనులకు సామా జిక పరిజ్ఞానాన్ని అందించగలిగేది గ్రంథాలయాలే అందుకు విద్యార్థి యువజనులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది ' అని అన్నారు. బుద్ధ భగవాన్ స్ఫూర్తి విద్యార్థులు యువతరం అలవర్చుకోవాల్సిన అవసరం నేటి సమాజంలో ఉంది అని అన్నారు. ముందుగా గౌతమ బుద్ధుని చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన బుద్ధ అండ్ హిస్ దమ్మా అను గ్రంథమును లైబ్రరీ కాపీగా గ్రంథాలయ పాలకు రాలుకు అందించడం జరిగినది.బుద్ధ జయంతి కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు ఏ వి ఆర్ మూర్తి,పగడాల రోశయ్య, షేక్ ఖాదర్ బాషా, చిల్లర సుబ్బారావు, సలోవర్, ముతకాని లక్ష్మీనారాయణ గ్రంథాలయంకు విచ్చేసిన పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైశాఖపౌర్ణమి సందర్భంగా శ్రీవారిగరుడసేవ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బిలకూట క్షేత్రంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా గురువారం స్వామివారికి గరుడసేవ కార్యక్రమం కన్నులపండుగగా నిర్వహించడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా ప్రతి నెల పౌర్ణమి గడియల్లోశ్రీవారిని గరుడ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తుల గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది స్వామి వారి పౌర్ణమి గరుడ సేవ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

స్తంభాలే మిగిలిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు

విశాలాంధ్ర-కొండాపురం: గ్రామం శుభ్రంగా ఉండడంతోపాటు గ్రామ పంచాయితీలకు అదనపు ఆదాయం అందాలనే లక్ష్యంతో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఇండ్ల నుండి సేకరించిన తడి, పొడి వ్యర్థాలతో ఎరువు తయారు చేయడం, ఆ ఎరువులు రైతులకు విక్రయించడం. జరగాలి. అయితే మండలంలోని పార్లపల్లి, భీమవరప్పాడు గ్రామాలలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు అధికారుల ఉదాహరణతో లక్ష్యం నెరవేరడం లేదు. 2017లో రూ.3.48 లక్షల అంచనా విలువతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పథకంలో భాగంగా పార్లపల్లి గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనులను ప్రారంభించారు. 199 పనిదినాలలో 2018లో ఈ పనిని ముగించారు. కొన్నాళ్లపాటు నిర్వహణ సజావుగా సాగింది. తుఫాను సమయంలో ఈదురు గాలులకు తయారీ కేంద్రంపై వేసిన కొన్ని రేకులు ఎగిరిపోయాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో మిగిలి ఉన్న రేకులు ఒక్కొక్కటిగా కనుమరుగయ్యాయి. సంపద తయారీ నిలిచిపోయింది. ప్రస్తుతం స్తంభాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. పరిసర ప్రాంతాలన్నీ కంపచెట్లతో కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంపద తయారీ కేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుచున్నారు.

ఉదయగిరిలో క్లూస్ టీం విచారణ

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో రేకలగుంట పోలయ్య ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన విషయం తెలిసిందే అతని ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్ టీం ను రంగంలోకి దింపారు. గురువారం క్లూస్ టీం ఘటన జరిగిన ప్రాంతంలో దుండగుల వేలిముద్రల సేకరణ చేపట్టారు చోరీ జరిగిన తీరు కోల్పోయిన వస్తువులు వివ రాలను అడిగి తెలుసుకున్నారు. పోలయ్య ఊర్లో లేని విషయం తెలుసుకున్న వ్యక్తులు ఈ చోరీకి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా 148వ గంధ మహోత్సవం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ఖాన్ షావలి ప్రథమ శిష్యులు ఉస్మాన్ సావి రహంతుల్లా అలై వారి 148వ గంధమహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గంధంతో భక్తులు పట్నంలోని పురవీధుల్లో ఊరేగింపుగా దర్గాకు తీసుకువచ్చారు ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం గంధం భక్తులకు పంచిపెట్టారు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రదేశాల నుండి వచ్చిన వారు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించడమే లక్ష్యం

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : గోల్డ్ లోన్ పొందే వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని, కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఆదారీ నాగరాజు అన్నారు. స్థానిక ఏకే నగర్ లోని ఆ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ నుండి కొండా పాలెం గేటు వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తమ బ్యాంకు వద్ద బంగారు రుణాలు పొందేందుకు, సుమారు నిమిషాల వ్యవధిలోనే వినియోగదారులు రుణాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఎన్నో ఏళ్ల తరబడి బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. తమ బ్యాంకు ఖాతాదారులకు కల్పిస్తున్న సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్స్ వి.అశోక్ నారాయణ, మని శేఖర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకం కింద క్లెయిమ్‌ల జాప్యంపై నెట్‌వర్క్ సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి: ఆరోగ్యశ్రీ పథకం కింద క్లెయిమ్‌ల జాప్యంపై నెట్‌వర్క్ ఆసుపత్రుల ఆందోళనకు సంబంధించి కింది విధంగా తిరుపతి జిల్లా గౌరవ కలెక్టర్ అధ్యక్షతన ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్లతో నిర్వహించిన సమావేశం ఈ క్రింది అంశాలపై చర్చించింది: 1. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం కొంత మొత్తంలో క్లెయిమ్‌లను విడుదల చేసింది. 2. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు పథకం కింద ఆరోగ్య సేవలను నిలిపివేస్తే లబ్ధి దారులు ప్రభావితమవుతారు. 3. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల విడుదలకు సం బంధించి ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ హెల్త్‌తో చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నిధు లను విడుదల చేయడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి. 4. ఎన్నికల కోడ్‌ను పరిగణనలోకి తీసుకుని, ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించాలని అభ్యర్థం చారు. క్లెయిమ్ మొత్తంలో 50% విడుదల చేయవలసిన అవసరాన్ని ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేయాలని ఆసుపత్రుల యాజమాన్యం గౌరవనీయులైన కలెక్టర్ అభ్యర్థించారు. ఈ అభ్యర్థనను హెల్త్-ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేస్తానని నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఎండీలకు కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి డా. రాజశేఖర్ రెడ్డి, జిల్లా మేనేజర్ శివకుమార్, సంకల్ప హాస్పిటల్ అధినేత డా. నాగ రాజు డా. అనంత నాగ్, వెంకటరమణ హార్ట్ హాస్పి టల్ యజమాని డా.వెంకట రమణ, సాయి సుధా హాస్పిటల్ యజమాని డా.సుధా రాణి, స్నేహ హాస్పిటల్ యజమాని డా .ఓ.రమేష్, రష్ హాస్పిటల్ డా. శివ కుమార్, అమర హాస్పిటల్ సీఈవో వేణుగోపాల్, సీఈవో చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత చదరంగ శిక్షణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 5-15ఏళ్ల మధ్య వయసు గల బాల బాలికలకు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఉచిత చదరంగ శిక్షణ ఇవ్వనున్నట్లు ది చిల్డ్రన్ చెస్ అసోసియేషన్ నిర్వాహకులు అంజూరు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చివరి రెండు రోజులు చదరంగ పోటీలు నిర్వహించి... విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. శిక్షణకు వచ్చే వారు చందరంగ బోర్డు, కాయిన్స్, 200 పేజీల నోట్స్, పెన్, పెన్సిల్, రెడ్ పెన్ తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని బాల బాలికలు వినియోగించుకోవాలని ఆయన కోరుకున్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని రాస్ వృద్ధాశ్రమంలో గంగాధర నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కృపాలక్ష్మి కుమారుడు భువన్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం వృద్ధాశ్రమంలోనే వృద్ధులకు అన్నదానం, పండ్లు స్వీట్లు, పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో కేక్ ను కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది వృద్ధాశ్రమంలోనే పుట్టినరోజు జరుగుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ పర్యవేక్షకులు ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.

చౌడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మణి సింగ్ శ్రీనివాసులు

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ టి శ్రీనివాసులు ఎంపికయ్యారు తొలుత మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పదవికి ఇద్దరు వ్యక్తులు పోటీ పడగా ఎన్నికలు అనివార్యం అయ్యాయి మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ (ఆంధ్రప్రభ) ఉత్తరాది హరిప్రసాద్ (నేటి దినపత్రిక సూర్య)ల మధ్య పోటీ నెలకొనగా ఎన్నికలు జరిగాయి మొత్తం 11 మందిలో పదిమంది మిఠాయి సుబ్రమణ్యం సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు ప్రధాన కార్యదర్శిగా టి శ్రీనివాసులు (విశాలాంధ్ర) ఉపా ధ్యక్షుడిగా కూరపర్తి శ్రీనివాసులు (అంతరాత్మ) గౌరవ అధ్యక్షుడిగా ఐఎం రామ్ కుమార్ (ప్రజాసాక్షి) కోశాధికారిగా ఆర్ లక్ష్మీ కుమార్ (ఆంధ్ర పత్రిక) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక అయిన మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ మాట్లాడుతూ చౌడేపల్లి ప్రెస్ క్లబ్ భవన ఆధునీకరణకు కృషి చేస్తానని సభ్యుల సంక్షేమానికి పాటుపడతానని ఆయన ఈ సందర్భంగా అన్నారు ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఐకమత్యంతో ఉండి చౌడేపల్లి ప్రెస్ క్లబ్ కు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బోయకొండలో పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు చండీ హోమం పేద పండితులచే నిర్వహించారు సుఖ సంతోషాలు సిరిసంపదలుతో ఉండాలని తెలిపారు అధిక సంఖ్యలో ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోచంద్రమౌళి చైర్మన్ నాగరాజా రెడ్డి పాలకమండలి సభ్యులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నడకను ప్రజలు దినచర్యలో భాగం చేసుకోవాలి

– ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : ఫిటెనెస్ ఉండాలన్నా మానసిక ఒత్తిడిని జయించాలన్నా ప్రతి ఒక్కరు నడకను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. ఆధునిక జీవన శైలి కారణంగా ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పులు వల్ల ఊబకాయం పెరిగి అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారని ఆయన అన్నారు. గురువారం ఉదయం బైరాగిపట్టెడలోని బాబు జగ్జీవన్ రావు పార్క్ లో వాకర్స్ తో కలిసి నడిచారు. యువతతో పాటు సీనియర్ సిటిజెన్స్ ఉదయపు నడకలో భాగమయ్యారు. పలువురు వాకర్స్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గుర్తు పట్టి ఎంతో అప్యాయంగా పలకరించారు. ఎన్నికల్లో మీరు గెలిచి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని సీనియర్ సిటిజన్స్ ఆరణి శ్రీనివాసులను ఆశ్వీరదించారు. ఎంతో ఉత్సాహంగా నడిచిన ఆరణి శ్రీనివాసులు కాసేపు జిమ్ కూడా చేశారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్స్ ను వాకర్స్ కు ఆరణి శ్రీనివాసులు అందించారు. రోజు కనీసం అరగంట పాటు ప్రతి ఒక్కరూ నడవాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. నడక వల్ల శరీరకంగానే కాకుండా మానసికంగా దృఢత్వం పొందటం వల్ల రోజువారి కార్యక్రమాలను ఎటువంటి

ఒత్తిడి లేకుండా సులువుగా చేసుకోవడం సాధ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఉదయగిరి రఘు, లీలాకృష్ణమ నాయుడు, జయరాం, చెంగల్రాయలు,గురవయ్య, సుబ్రమణ్యం, రెడ్డయ్య, జమాల్ వల్లి, కుమారస్వామి నాయుడు, వేణు రాయల్, టిడిపి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, గాలి నందా, జనసేన నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్,డీజిల్‌ను విడివిడిగా బాటిళ్లలో ఇవ్వటం నిషేధం- యస్పిఅరీఫ్ హఫీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉదయగిరి పరిధిలోని పెట్రోల్ బంక్ యజమాని, అమ్మినవ్యక్తి, తరలించిన బండగానిపల్లికి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు.ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం పెట్రోల్ విడిగా అమ్మితే పెట్రోల్ బంకులపైచట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు..లూజు పెట్రోల్ విక్రయాలు చేయకుండా సంబంధిత యజమానులకు నోటీసులు జారీచేయడం జరిగింది. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి జిల్లా ఎస్పీ ఓ ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలోఒకరిమృతి ..నలుగురికి గాయాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దుత్తలూరు సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం, ఒకరిమృతి నలుగురికీ తీవ్ర గాయాలు ప్రయాణికులుప్రకాశంజిల్లా సిఎస్ పురం మండలం ఉప్పలపాడు,పామూరుకు చెందిన వ్యక్తులుగాగుర్తింపుప్రకాశం జిల్లాకు చెందిన కొందరువ్యక్తులు తిరుమలకు వెళ్లితిరిగి తమ స్వస్థలాలకు వెళుతుండగా నెల్లూరు జిల్లా దుత్తలూరు సమీపంలో జాతీయరహదారిపై తెల్లవారు జామున వీరు ప్రయాణిస్తున్న వాహనం పాలవ్యానును ఢీకొన్న ఘటనలో ఒకరు మరణించినట్టు, నలుగురికి తీవ్రగాయాలు అయినట్టు సమాచారం, మరణించిన వ్యక్తి సాఫ్ట్వేర్ ఉద్యోగిగా గుర్తింపు,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రైతులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం అక్కపేట వీరంపల్లి గ్రామంలోని రైతులకు వ్యవసాయ అధికారి జహీర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు భూసారం పెంపొందించడంపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు అడాలని పశువుల పేడ జీవన ఎరువులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి భూసారాన్ని పెంపొందించాలని సూచించారు. అదేవిధంగా జనుము జీలగా పిల్లి పెసర వంటి వచ్చిరోట్ల పైర్లను పూత దశలో భూమిలో కలియ దున్నడం వల్ల భూమిలో తిరిగి సూక్ష్మ పోషకాలు నెలలో తేమశాతం పెరిగి భూసారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఓ రాజేశ్వరి, వి ఏ ప్రతాప్, వీరంపల్లి శ్రీదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాపూరు రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతుల దేహం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ఎలి కిల్లు మధ్య కృష్ణ పట్టణం రైల్వే ట్రాక్ పై గురువారం ఉదయము 9 గంటల సమయములో గుర్తు తెలి యని మగ మనిషి (35 సం. రాల) ఎం బి సి వై గూడ్స్ ట్రైన్ చే రన్ ఓవర్ అయి గాయాలతో అక్కడి కక్కడే చనిపోయి ఉన్నాడని. ఆన్ డ్యూటీ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు పై సబ్ -ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,జి ఆర్ పి స్టేషన్, నెల్లూరు సిఆర్ నెంబర్ . 46/2024 యు/ఎస్ 174 సిఆర్ పి సి కేసుగా నమోదు చేసి, విచారణ చేపట్టారు.

కోరికలను నివారించడం ద్వారా.. దుఃఖాన్ని జయించవచ్చు.. బుద్దుని బోధన

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు గురువారం మానవుని దుఃఖానికి కారణం కోరికలు కోరికలు నివారించడం ద్వారా దుఃఖాన్ని జయించవచ్చు. అవి ఎలా అనగా అష్టంగా మార్గాన్ని అను సరించాలి. అవి సరైన ఆలోచన సరైన దృష్టి సరైన వాక్కు సరైన క్రియ సరైన జీవనం సరైన సాధన సరైన స్మృతి సరైన ధ్యానం వంటి ఎనిమిది శాస్త్రీయ పరిష్కారాలు పాటించాలి. దాని ద్వారా మనశ్శాంతి నిర్యాణం పొందవచ్చును. బుద్ధుని బోధనల ద్వారా మనశ్శాంతి లభిస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరు అష్టాంగ మార్గాన్ని అనుసరించాలన్నారు. గ్రంధాలయ అధికారిని జే ధనమ్మ విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో సహాయకుడుక వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

సమాజానికి అహింసను బోధించిన మహోన్నత వ్యక్తి గౌతమ బుద్ధుడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సమాజానికి దశ దిశ నిర్దేశించి ప్రేమ తత్వాన్ని అహింసను బోధించిన మహొన్నత వ్యక్తి గౌతమ బుద్ధుడని గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అరవ రాయప్ప అన్నారు. బుద్ధ జయంతి సందర్భంగా గురువారం స్థానిక గాంధీ పార్కులో గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని బోధించిన మహనీయుడు బుద్ధుడని ఆయన కొనియాడు నాటికి నేటికి గౌతముడు ఆశయాలు యువత అమలు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా.గౌతమ బుద్ధుడికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి రమణయ్య జయప్రకాష్ సింగంశెట్టి మురళీ మోహన్ రావు రాచపాలెం రఘు కేత సుబ్బారావు డాక్టర్ రమణయ్య డాక్టర్ సుబ్బారెడ్డి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ పరిశీలన

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణ పరిధిలోని ఇందిరానగర్ లో గండి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం శివ కల్పన ఆధ్వర్యంలో అడల్ట్ బి సిజి టీకాల పరిశీలన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం క్షయ వ్యాధి వచ్చి తగ్గిన రోగులకు, పొగ త్రాగే వారికి, బిఎంఐ 18%కన్నా తక్కువగా ఉన్నవారికి,క్షయ వ్యాధిగ్రస్తుల దగ్గర సంబంధం ఉన్నవారికి, ఈ వ్యాధి బారిన పడి 18 సంవత్సరాలు పైబడిన వారికి ఈ టీకాలు ఉచితముగా అందజేయబడినని తెలిపారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలో ప్రతి గురువారం నాడు అడల్ట్ బి సి జి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించబడునని ఆమె తెలియజేశారు. మండల పరిధిలోని ప్రతి ఒక్కరు ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బహ్మోత్సవాలలో భక్తుల అరోగ్యసంరక్షణసేవలో కందుకూరు గ్రామీణ వైద్యుల వైద్యశిబిరం

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు అరోగ్య సంరక్షణ సేవలందిస్తున్న రాపూరు స్థానికు లైన డాక్టర్లు కందుకూరు బ్రదర్స్ డాక్టర్ కందుకూరు చంద్రశేఖ ర్,డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబులు వైద్యసేవలందించారు. వారి తల్లిదండ్రులైన కీర్తీశేషులు డాక్టర్ కందుకూరు కృష్ణయ్య, రామ సుబ్బమ్మల జ్ఞాప కార్థం ఈ నెల 21 తేది నుండి 23 తెదివరకు జరుగు మెగామెడికల్ క్యాంప్ చివరి రోజు గురువారం కార్పొరేట్ డాక్టర్ చె కం దుకూరు గ్రామిణ వైద్యులచెఉచితంగా పరీక్షలు ఉచితంగా మందులు, ఓఆర్ఎస్ పానీయ ప్యాకెట్లు అందించడం జరిగింది.వైద్యసేవలు డాక్టర్ కందుకూ రు బ్రదర్స్ డాక్టర్ కందుకూరు చంద్రశేఖర్, డాక్టర్ మస్తాన్‌బాబు భక్తులకు మెడి కిల్ పరీక్షలు చెసి మందులు అందజెసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవ త్సరా ల నుండి బ్రహ్మోత్సవాలలో ఉచిత వైద్యశి బిరం- మందులు భక్తులకు ఉచిత వైద్యశేవ లందిస్తు న్నామని మూడు రోజు మాతో సహకరించి ఉచిత సేవలం దించిన డాక్టర్లు, డాక్టర్ వినుకొండ మోహన్ రావు,దగదర్తి ప్రసాద్, అశ్చల ప్రసాద్ రెడ్డి కిడ్నీ హాస్పిటల్ నెల్లూరు.డాక్టర్ తోకలు పో శివప్రసాద్, కొ మ్మిపాడు డాక్టర్ ఉమా ప్రభాకర్, ముత్తుకూరు డాక్టర్ రామాయణం జగదీష్ శర్మ నెల్లూరు వారికి కృతజ్ఞతా అభినందనలు తెలిపారు.

పత్యేక అవసరాల విద్యార్థుల సర్వే

విశాలాంధ్ర-ఉదయగిరి : రానున్న నూతన విద్యాసంవత్సరం దృశ్య ప్రత్యేక అవసరాలు కలిగిన ఉన్న విద్యార్థిని విద్యార్థులను భవితా కేంద్రాలలో ప్రవేశం కల్పించడానికి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించారు గురువారం ఏపీసి ఉషారాణి హరి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో సచివాలయాల పరిధిలో సర్వే చేయడం జరిగింది ఐఆర్పీలు సర్వే చేసి 21 రకాల వైకల్యాలు గల విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వివరాలను మండల విద్యా శాఖ అధికారి ధ్రువీకరణతో సమగ్ర శిక్ష కార్యాలయానికి పంపిం చాలని ఐఆర్పిలు శివ నందిని సుభాష్ చంద్రబోస్ తెలియజేశారు అలాగే భవిత సెంటర్ కు వచ్చే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ బాలికలకు స్టైఫండ్ నడవలేని దివ్యాంగులకు ఎస్కార్ట్ అలవెన్స్ అవసరమైన దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగు తుందని తెలియజేశారు. మంచానికే పరిమితమైన దివ్యాంగులకు ప్రతి శనివారము ఇంటి వద్దనే విద్య అందించడం జరుగుతుంది వీరికి హెూమ్ బేస్ అలవెన్స్ ఇవ్వడం జరుగుతుంది అలాగే ప్రభుత్వం ద్వారా రాయితీలు కల్పించడం జరుగుతుందని ఐఆర్పిలు తెలియజేశారు.

గృహ సందర్శన ఉపాధ్యాయ వృత్తిలో భాగం

- ఆదర్శంగా ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - కొండాపురం : విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ మంగళవారం నిర్వహించిన ఫ్రమ్ ద డెస్క్ ఆఫ్ ది ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏడాదికి రెండు పర్యాయాలు విద్యార్థులు ఇళ్లను సందర్శించాలని సూచించారు. అయితే ఉద్యోగంలో చేరిన నాటి నుంచే విద్యార్థుల ఇళ్ల సందర్శనను తన వృత్తిలో భాగం చేసుకొని పనిచేస్తున్నారు ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి. ఈయన 2021 జనవరి నుంచి 2023 జూన్ వరకు కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేశారు. రేణమాల, ఆదిమూర్తి పురం, చింతల దేవి, వెలిగండ్ల, జంగాల కాలనీ, పార్లపల్లి, కొమ్మి , కొండాపురం గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలలో చదివేవారు. ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి పాఠశాల సెలవు రోజుల్లో, సాయంత్రం వేళల్లో ఒక్కొక్క గ్రామం వెళ్లి విద్యార్థుల ఇండ్లను సందర్శించేవారు. విద్యార్థుల హాజరు, అభ్యసనపై తల్లిదండ్రులతో చర్చించేవారు.

విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగే ఆయనను తల్లిదండ్రులు తమ కుటుంబ సభ్యుడిగా భావించేవారు. ఆయన కొండాపురం జడ్పీ హైస్కూల్లో పనిచేసిన రోజుల్లోనే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నామినేట్ చేయబడటం విశేషం.